www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 27 జనవరి 2025
5
అన్నమయ్య

ట్రాక్టర్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు

అందరి సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధి

- 76వ గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చామకూరి శ్రీధర్

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు

ప్రజాశక్తి-రాయచోటి/రాయచోటి టౌన్

అందరి సహకారంతో జిల్లా సమాగ్రాభివృద్ధిలో పయనిస్తుందని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను జెండాను ఆవిష్క రించారు. పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. మైదానంలో పరేడ్ మార్చ్ ఫాస్ట్‌లో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన మందరం వారి ఆశయా లను లక్ష్యాలను స్వీకరించి దేశ, రాష్ట్ర, జిల్లా ప్రగతి మనవంత బాధ్యతగా కృషి చేయాలన్నారు. 2047వ సంవత్సరం నాటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వాంత రంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను అనుగుణంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి సమన్వయంతో కృషి చేస్తున్నార న్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పడిన రాయచోటిని పట్టణాన్ని ప్రభుత్వ సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు, జెసి ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియా దేవి, డిఆంఒ మధుసూదన్‌రావు, ఆర్‌డిఒ శ్రీనివాసులు, పట్టణానికి చెందిన వివిధ ప్రముఖులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థులు, ప్రజలు వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా రాజంపేట తాలూకా ఉర్లగట్టుపోడుకు చెందిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు లేట్ రాఘవరాజు రామలింగరాజు కుమారులు రాఘవరాజు రాధాకృష్ణమరాజుని ఎస్‌పితో కలిసి కలెక్టర్ సత్కరించారు. అనంతరం పోలీసు జాగిలాలు 'జాకీ, జూలీ, మ్యాగీలు' చేసిన నేరస్తులు వదిలి వెళ్లిన వస్తువులను, పట్టుకోవడం, నేరస్తులను గుర్తించడం, ఎర్రచందనం వాహనాల గుర్తింపు తదితరాలు చూపర్లను సంబ్రమాశ్చర్యాలకు గురి చేసి చప్పట్లతో అభినందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా అభివృద్ధిని ప్రతిబిం బించేలా 2047 స్వర్ణ ఆంధ్ర విజన్ ప్రణాళిక 10 సూత్రాలపై అవగాహన కలిగేలా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రగతి శకటాలను ప్రదర్శించారు. గ్రే హౌండ్ బృందం, వజ్ర, మైన్ ప్రొటెక్టెడ్ వాహనాలు, రవాణా శాఖ వాహనం, పంచాయతీరాజ్, గ్రామీణ అభి వృద్ధి, ప్రణాళిక, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస, గృహ నిర్మాణ సంస్థ వాహనం, పరిశ్రమల, పర్యాటక శాఖ వాహనం, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వాహ నం, అటవీ, జల వనరుల శాఖ వాహనం, వ్యవ సాయ, మత్స్యశాఖ వాహనం, జిల్లా పంచాయతీ శాఖ వాహనం, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వాహనం, ఉద్యాన శాఖ, సూక్ష్మ నీటి సాగు శాఖ వాహనం, రాయచోటి పురపాలక సంఘం వాహనం, సర్వే శాఖ వారి రియల్ టైం గవర్నెన్స్ శకటం, విద్యాశాఖ, సమగ్ర శిక్ష వాహనం, 108, 104 వాహనాలు, తదితర ప్రగతి శకటాల ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. అబ్బురపరిచిన అగ్నిమాపక విన్యాసాలు అనుకోకుండా ఎప్పుడైనా అగ్ని ప్రమాదాలకు గురి అయినపుడు వాటిని ఆర్పేందుకు అబ్బురపరిచే విధంగా అగ్నిమాపక శాఖ వారు చూపిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

గౌరవందనం సమర్పిస్తున్న శునకాలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: కలికిరి సైనిక్ స్కూల్ పాఠశాల విద్యార్థులు వికసిత్ భారత్-వికసిత ఆంధ్ర ఎ2047 ధైర్య సాహసాల ప్రదర్శన దేశభక్తిని ప్రేరేపించి అందరిని ఆకట్టు కుంది. సుండుపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు దేశ రంగీలా రంగీలా అంటూ చేసిన బృంద ప్రదర్శన, అదే పాఠశాలకు చెందిన విద్యార్థినులు పాడుదమా స్వేచ్ఛాగీతం ఎగరేయుదమా జాతీయ పతాకం నృత్యాలు ఆకట్టుకున్నాయి. మదనపల్లి జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థినులు ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగా పాటకు చేసిన బృంద నాట్యం హుషారు కలిగించింది. గ్యారంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు పంతం పంతం సొంతం సొంతం నీదా నాదా సై అంటూ చేసిన నృత్యం దేశ భక్తిని చాటుతున్న సైనికుల త్యాగాలను గుర్తు చేశాయి. కలకడ కేజీబీవీ పాఠశాల వారు జయహో జయహో అంటూ చేసిన బృంద ప్రదర్శన, రాయచోటి గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినిలు వందే మాతరం పాటకు చేసిన నృత్యాలు హుషారు గొలిపి దేశభక్తిని, సైన్యంలో మహిళలు చూపుతున్న ధైర్యసా హసాలను చాటింది. రాయచోటి గిరిజన గురుకుల పాఠశాలకు ప్రథమ బహుమతి, సుండుపల్లి కేజీబీవీ పాఠశాలకు ద్వితీయ బహుమతి, మదనపల్లి జవహర్ నవోదయ విద్యాలయ వారికి తృతీయ బహుమతి, కలికిరి సైనిక్ స్కూల్ పాఠశాలకు ప్రత్యేక బహుమతి అందజేశారు. అనం తరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యో గులకు ప్రశంసా పత్రాలు, అవార్డులు, బహుమతులను కలెక్టర్ బహుకరించారు. ఎగ్జిబి షన్ స్టాళ్లను జిల్లా కలెక్టరు, ఎస్పీ, డిఆర్ఓ, సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, జిల్లా అధికారులు తదితరులు సందర్శించారు. ఈ వేడుకల సందరరేగా రూ.32 లక్షలు విలువైన సూక్ష్మ నీటి సాగు డ్రిప్ పరికరాలను కలెక్టర్ శ్రీధర్ లబ్ధిదారులకు అందజేశారు. జాతీయ గీతాలాపనతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ముగిశాయి.

మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

పోలీసుల గౌరవందనం స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీధర్

విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆకట్టుకున్న వ్యవసాయ శాఖ శకట ప్రదర్శన

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యుడిని సన్మానిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

అన్నమయ్య జిల్లా అభివృద్ధి, సంక్షేమానికి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులు, అనధికారులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదివారం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ప్రశంసా పత్రాలు అందజేశారు.

కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న సబ్‌కలెక్టర్ నదియాదేవి

మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్

వ్యవసాయ జెడి చంద్ర నాయక్

డ్వామా పీడీ వెంకట రత్నం

కలెక్టరేట్ ఎఒ నాగభూషణం

డిటిసి ప్రసాద్

ఇరిగేషన్ ఎస్ఇ భరత్‌కుమార్‌రెడ్డి

పిఆర్ ఎస్ఇ దయాకర్‌రెడ్డి

ఆర్‌అండ్‌బి ఎస్ఇ సహదేవరెడ్డి

ఆర్‌టిసి ఆర్ఎం రాము

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ

డిపిఆర్ఒ భరత్‌కుమార్‌రెడ్డి

రాయచోటి ఆర్‌టిఒ శ్రీనివాసులు

ఉద్యాన అధికారి రవిచంద్రబాబు

భూ రికార్డులు భరత్‌కుమార్

దేవాదాయ అధికారి విశ్వనాథ్

ఫైర్ అధికారి అనిల్‌కుమార్

డిపిఆర్ఒ పురుషోత్తం

గిరిజన అధికారి తేజశ్వని

ఎల్‌డిఎ మేనేజర్ సుబ్బరాయుడు

మైనింగ్ అధికారి సుబ్రమణ్యం

మార్కెటింగ్ అధికారి త్యాగరాజు

పరిశ్రమల ఎడి కృష్ణారావు

పర్యాటక అధికారి నాగభూషణం

టెక్నికల్ సబార్డినేట్ రాజేష్

రికార్డ్ అసిస్టెంట్ శివప్రసాద్

నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- రైతు, కార్మిక సంఘాల నిరసనలో నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసేందుకు రైతు మెడకు ఉరితాడులా వ్యవసాయ సాంకేతిక చట్టం, సహకార చట్టం వంటివి కేంద్రం నూతన చట్టాలు, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. టిప్పుసుల్తాన్ మైదానం నుంచి సంఘం సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, నీరుగట్టు వారిపల్లి, మార్కెట్ యార్డు నుండి రింగ్ రోడ్డు వరకు కొనసాగింది. మార్కెట్ యార్డ్‌లో భారత రాజ్యాంగాన్ని చదివి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్‌లో అరగంట పాటు చర్చ కూడా లేకుండా నాలుగు లేబర్ కోడ్స్‌ను ఆమోదించారన్నారు. గంటపాటు కూడా చర్చ లేకుండా నల్ల రైతాంగ చట్టాలను ఆమోదించారని విమర్శించారు. ఇది పూర్తిగా అప్ర జాస్వామిక చర్య అన్నారు. అదాని, అంబానీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. పలు కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను ధారాధత్తం చేస్తున్నారని, రెండు లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న అదానీ 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్ల ఆస్తులకు బిజెపి పాలనలో ఎదిగారని చెప్పుకొచ్చారు. సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రామచంద్ర, కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ బి.రమేష్ బాబు మాట్లాడుతూ మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దూకుడు పెంచిం దన్నారు. ఏడాది పాటు ఢిల్లీ కేంద్రంలో రైతాంగ నల్ల చట్టాలు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు అనేక నిరసనలు, ఆందో ళనలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.వి.రమణారెడ్డి, సిఐటియు నాయకులు ప్రభాకర్ రెడ్డి, కెవిపిఎస్ నాయకులు రఘునాథ్, ఐటియుసి నాయకులు జి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పట్టణంలో రైతు కార్మిక సంఘాలు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ ప్రధానమంత్రి అమలు చేయకపోవడం చాలా దారుణమన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికులు వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం చేసే విధానాలను ప్రతికటించి కార్మిక వర్గం అంతా తరలి రావాలని తీవ్ర పోరాటాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి రామానుజన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించబడిన రాజ్యాంగాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం తుంగలోకి తొక్కిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి టి.భాగ్యలక్ష్మి, అరుణ, చెన్నయ్య, మాధవయ్య, మున్సిపల్ జిల్లా అధ్యక్షులు శీను, రైతు సంఘం రాయచోటి ఏరియా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, అధ్యక్షులు హరినాధ నాయుడు, గౌరవ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, ఉపాధ్యక్షుడు రమణ, డాక్టర్ కెవిఎం నాయుడు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన మందులు అందించడమే లక్ష్యం

- జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎస్.జయరాములు

ముఖా ముఖి..

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలోని ప్రజలందరికీ అందు బాటులో ఉండి నాణ్యమైన మందులు అందించడమే తమ లక్ష్యమని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎస్.జయరాములు పేర్కొన్నారు. జిల్లాలో కంపెనీల నిర్వాహకులు నిబంధనలు తప్పకుండా పాటించాలి. మందులు నాణ్యమైన మందులు, లైసెన్సులు, తనిఖీలు, ప్రజలు ఎలాంటి మందులు వాడాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆయన వివరించారు.

జిల్లాలో ఔషధ కార్యాలయాలెన్నో తెలపండి?

జిల్లా వ్యాప్తంగా ఔషధ తనిఖీ అధికారి కార్యాలయాలు 2 ఉన్నాయి. రాయచోటి, మదనపల్లెలో కార్యాలయాలు ఉన్నాయి. జిల్లా ఔషధ నియంత్రణ కార్యాలయం జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఉంది.

ఔషధ కార్యాలయాల పని వివరాలు తెలపండి?

డ్రగ్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ అమలు చేస్తాం. డ్రగ్స్ అండ్ మ్యాజిక్, మందుల తయారీ కంపెనీలను తనిఖీలు చేయడం, లైసెన్సులు మంజూరు చేస్తాం. షాపుల మార్పిడికి పరిశీలించి లైసెన్సులు జారీ చేస్తాం. జిల్లాలో మందుల నిరంతరం తనిఖీ చేయడం, బ్లడ్ బ్యాంకుల్, ఆక్సిజన్ యూనిట్లు, మందుల దుకాణాదారులు అధిక ధరలకు విక్రయించుకుండా చూడడం, నిబం ధనలను పాటించిన వారిపై కేసులు నమోదు చేస్తాం.

జిల్లాలోని మందుల దుకాణాల వివరాలు తెల్పండి?

రాయచోటి ఔషధ తనిఖీ కార్యాలయ పరిధిలో 630 మందులు షాపులు ఉన్నాయి. 550 రిటైల్, 64 హోల్‌సేల్ షాపులు ఉన్నాయి. రాయచోటిలో దీప బ్లడ్ బ్యాంక్ 1 అందుబాటులో ఉంది. రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూర్ ప్రాంతాలలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ స్టోరో సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. మదనపల్లి ఔషధ తనిఖీ కార్యాలయల పరిధిలో 620 మందుల షాపులు ఉన్నాయి. 494 రిటైల్, 126 హోల్‌సేల్ షాప్‌లు ఉన్నాయి. బ్లడ్ బ్యాంకులు మదనపల్లె, పీలేరు ప్రాంతాలలో అందుబాటులో ఉన్నాయి. పీలేరులో ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ అందుబాటులో ఉంది.

జిల్లాలో కేసులు ఏమైనా నమోదు చేశారా?

జిల్లాలో 20 కేసులు కోర్టులలో ట్రయల్‌లో ఉన్నాయి. జిల్లాలో క్రమం తప్పకుండా ప్రతి నెల ఒక్కో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పరిధిలో 40 శాపులు తనిఖీ చేస్తున్నాం. ఒక్కో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పరిధిలో నెలకు 7 రకాల మందులు శాంపిల్స్ క్వాలిటీ చెక్ కోసం ల్యాబ్‌కు పంపుతున్నాం. గత సంవత్సర కాలంలో జిల్లాలో ఎలాంటి నకిలీ మందులు లేదా కాలిటీ లేని మందులు సరఫరా కాలేదు, ల్యాబ్‌ల్లో నిర్ధారించలేదు. తనిఖీలలో మందుల షాపుకు లైసెన్సులు, నూతన దరఖా స్తులు, దుకాణాలు మార్పిడి, లైసెన్స్ కండిషన్, చట్టపరి దిలో పనిచేస్తున్నయా లేదా అని పరిశీలి స్తున్నాం. ఎవరైనా మందులు నాణ్యత అధిక ధరలకు అమ్మితే భారతి కఠిన చర్యలు తీసుకుం టున్నాం. లైసెన్సు లేకుండా, మందలను అధిక ధరలకు కేసు నమోదు చేస్తాం. ప్రతినెల నాణ్యత ప్రమాణాలకు పరిశీలించుటకు మందుల దుకా ణాల్లో శాంపిల్స్ సేకరించి పరిశీలనకు ఔషధ కంట్ లాబరేటరీ విజయవాడకు పంపిస్తున్నాం.

సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్న సిబ్బందితో విధులను నిర్వహిస్తున్నాం. త్వరలోనే నూతన సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తున్నామని ఉన్నత అధికారులు చెబుతున్నారు.

ప్రజలకు ఏమైనా సలహాలు ఇవ్వాలనుకుంటున్నారా?

ఔషధలు అనేవి విషపూరితమైన పదార్థాలు వంటివి. వాటిని అవసరమేరకు వైద్యులు సూచించిన మేరకు మాత్రమే కొనుగోలు చేయవలెను. స్వంత వైద్యం ప్రాణాంతకం. లైసెన్స్ కలిగిన మందుల దుకాణాళల్లోనే మాత్రమే వైద్యులు సూచించిన మందులను కొనుగోలు చేయాలి. అనవసరంగా మందులను వాడరాదు. అనవసరంగా అవసరం లేకుండా ఇలాంటి బయోటిక్స్ వాడవద్దు. మందులు కొనుగోలు చేసేటప్పుడు ఎక్స్రై చెక్ చేసుకోవలేను. లైసెన్స్ లేని షాపులో మందులు కొనరాదు. జనరిక్ మందులు నాణ్యతలో బ్రాండెడ్ మందులతో అన్ని విధాల సమానంగా కావున జనరిక్ మనలను ఎలాంటి అనుమానం లేకుండా కొనుగోలు చేసి వాడుకో వచ్చు. మందులకు సంబంధించిన క్వాలిటీ, ధరలలో సందేహాలు ఉన్నట్లయితే అటువంటి షాపులు మీ పరిధిలోని ఔషధ తనిఖీ కార్యాలయాలకు ఫిర్యాదు చేయవచ్చును.

ఆర్‌టిసిలో ఉద్యోగోన్నతులు చేపట్టాలి : ఇయు

ప్రజాశక్తి రాయచోటి

ఆర్‌టిసిలోని ఉద్యోగులకు విలీనం అనంతరం మారిన నిభందనల మేరకు వచ్చిన అడ్డంకుల వలన పెండింగ్ పెట్టిన ఉద్యోగోన్నతలు క్లాస్-4 ఉద్యోగి నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల వరకు వివిధ కేటగిరులకు సంబంధించిన సుమారు 3 వేల మందికి రావల్సిన ఉద్యోగోన్నతులు వెంటనే చేపట్టాలని ఆర్‌టిసి ఇయు రాష్ట్ర అధ్యక్షులు పాలిసెట్టి దామోదర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య పేర్కొన్నారు. ఆదివారం రాయచోటిలోని ఓ ఫంక్షన్ హాల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం రాయచోటి డిపో అధ్యక్ష, కార్యదర్శులు సమద్, జిఎమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులు రిక్రూట్‌మెంట్ జరిగినప్పుడు ఉన్న నియమనిభందనల మేరకు పదోన్నతులు ఇచ్చేలా అనుమతులు కోరుతూ ఆర్‌టిసి ఎండి ద్వారక తిరుమల రావు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై ఇప్పటికే ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటి తరుపున ప్రభుత్వ పెద్దలను, రవాణా మంత్రి ని పలుమార్లు కలసి విజ్ఞప్తులు చేయడమైందనారు. ఇప్పటికీ ఉద్యోగోన్నతులపై ప్రభుత్వం నుండి అనుమతులు రావడంలో జాప్యం జరుగుతున్నందున అన్ని చోట్ల ఇన్చార్జిలతోను, అవుటాప్ డిజిగ్నేషన్లతో ఉద్యోగులను వినియోగించుకొని పనులు నిర్వహిస్తున్నారున్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసి ఉద్యోగుల ఉద్యోన్నతులకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కొరకు గతములో 2019లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ భద్రత కొరకు ఇచ్చిన సర్కులర్ నెంబర్:పి.డీ-01/2019ని అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఇయు కడప జోనల్ అధ్యక్షులు కె.కె.కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని క్యాటగిరిలలో దాదాపు పదివేలు ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని ఖాళీలను భర్తీ చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కడప జోన్ జోనల్ కార్యదర్శి ఎన్.రాజశేఖర్, అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.ఆనంద్ బాబు, బి.సి శేఖర్, ఇ.యు జిల్లా గౌవర అధ్యక్షులు పి.నాగభూషణంరెడ్డి మాట్లాడారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జనగణమన గీతం పాడి వందేమాతర గేయం పల్లవించారు. మహనీయులను మరోసారి గుర్తుచేసుకున్నారు. వారు చూపిన బాటలో నడుస్తామని ప్రతినబూనారు. ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్య, స్వచ్ఛంద సంస్థలతో త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ఆ ప్రాంతంలో సాంస్కృతిక సందడి నెలకొంది. విద్యార్థులు దేశ భక్తి గీతాలను నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. పలు రకాల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

పీలేరు: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పీలేరు న్యాయస్థానంవద్ద జిల్లా 11వ అదనపు న్యాయమూర్తి మహేష్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి రవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రయివేట్ విద్యా సంస్థలు, పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలను చేసుకున్నారు. పోలీసు స్టేషన్‌లో సిఐ యుగంధర్, ఎస్‌ఐ బాలకృష్ణ, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ భీమేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ శివశంకర్, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఇఒలు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద ఇఇ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయం వద్ద అధ్యక్షులు వగళ్ల చంద్రారెడ్డి, విశ్రాంత సైనికోద్యోగుల సంఘ కార్యాలయం వద్ద సంఘ నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పాత బస్టాండ్‌లోని ప్రధాన ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యా విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన పతాక వందన కార్యక్రమాల్లో పాల్గొని మార్చ్ నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. విద్యాసంస్థల్లో విద్యార్థులకు పలు రకాలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. వక్తలు గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను, ఔనత్యాన్ని వివరించారు.

కలకడ: మండల కేంద్రమైన కలకడ తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఫణి కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ అబ్దుల్ రహీం, సర్కిల్ కార్యాలయంలో సిఐ గురునాథ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయులు జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మండల స్థాయి కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు, మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో, గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రయివేట్ పాఠశాలలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్, ఉపాధి, హౌసింగ్ కార్యాలయం, మరియు సచివాలయ సిబ్బంది 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నట్లు తెలిపారు. వినూత్న రీతిలో విద్యార్థుల ప్రదర్శన: మండల కేంద్రమైన కలకడ లో ఉన్న శ్రీ చైతన్య ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే వినూత్న రీతిలో ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు దేశం కోసం పోరాడిన దేశ నాయకులు వేషంతో ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట మనోహరం నిర్వహించి దేశ నాయకులకు జేజేలు కొడుతూ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ నాగరాజ తెలిపారు. **బి.కొత్తకోట :** నగర పంచాయతీ కార్యాలయపు ఆవరణంలో కమిషనర్ జి.వి.పల్లవి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం తూర్పు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగర పంచాయతీ కార్యాలయం నందు కమిషనర్ జి.వి.పల్లవి సొంత నిధులతో భోజనం ఏర్పాటు చేసి,స్వయంగా పిల్లలకు వడ్డించి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, నగర పంచాయతీ సిబ్బందితోపాటు పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు వారి కార్యాలయాల వద్ద ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ధనంజ యులు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒలు పద్మావతి, నాయుణ జెండా వందనం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రత్యూష, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ తిప్పేస్వామి, జడ్‌పి హైస్కూల్ (తెలుగు)లో హెచ్‌ఎం అంజాద్‌అలీఖాన్, గ్రామ సచివాలయాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పూర్తి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిటి లు బాల్జి, సిరాజుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, మండల సర్వే గోపీనాథ్, విఆర్‌ఒలు, ఎ.రమేష్ బాబు, ఎపిఎం మురళి, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **రామాపురం :** తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ జఫ్రుల్లా, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ఎఒ నాగమణి, ఎంఇఒ కార్యాలయం వద్ద ఎంఇఒ రామకృష్ణుడు ఉపాధి కార్యాలయం వద్ద ఎపిఒ పెంచలయ్య జెండా ఎగుర వేశారు. వెలుగు కార్యాలయం వద్ద ఎపిఎం దేవయాని, ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల వద్ద ఆయా పాఠశాల ప్రధానో పాధ్యాయులు, పాఠశాల కరస్పాండెంట్లు , గ్రామ సచివాల వద్ద గ్రామ సర్పంచులు నాగభూషణ్ రెడ్డి, మునిరెడ్డిబాషా , రాజమ్మ , సరోజమ్మ, చిట్లూరు గ్రామ సచివాల యం వద్ద టిడిపి నాయకులు గాలివీడు సురేంద్రనాథ్‌రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ జిల్లాకమిటీ సభ్యుడు వెంకటరమణ జాతీయ త్రివర్ణ పతాకని ఆవిష్కరించారు. **వీరబల్లి :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలోఎంపిడిఒ నూర్జహాన్, తహాసిల్దార్ కార్యాలయంలో శ్రావణి, పోలీస్ కార్యాలయంలో ఎస్ఐ మోహన్ నాయక్, ఉపాధి హామీ ఎపిఒ నాగరాజ్, హౌసింగ్ ఎఇ వెంకటేష్ ప్రభుత్వ కార్యాలయాలు, జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కెజిబివి పాఠశాల, మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు **సుండుపల్లి:** మండ లంలోని సుండుపల్లె గ్రామపంచాయతీలో వెంగమ్మ రాజు గారి పల్లె ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో గణతంత్ర దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ బండి శ్రీదేవి కలిసి జెండా ఆవిష్కరణ చేసి పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. **పుల్లంపేట:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా మండల పరిధిలోని పలు వురు అధికారులు అందించిన సేవలను గుర్తించి వారికి ప్రశంసా పత్రం అందించారు. తహసిల్దార్ అరవింద్ కిషోర్, ఎఒ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య, విఆర్ఎ శ్రీనివాసులు, పిచ్చయ్య, సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నవీన్‌కుమార్, ఎస్‌పి చేతుల మీదుగా ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ నాయుడు, పుల్లంపేట కానిస్టేబుల్ మనోజ్ కుమార్, శ్రవణ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ మూరి శ్రీనివాస్ జిల్లా ఉత్తమ బ్యాంకు మేనేజర్ అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. **లక్కిరెడ్డిపల్లి :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను లక్కిరెడ్డిపల్లి మండల టిడిపి యువ నాయ కుడు యనమల మధున మోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, బిసి సాధికారత రాష్ట్ర కమిటీ కన్వీనర్ రామాంజనేయులు, ఆంజనేయులు, దేవేందర్ రెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు. **నందలూరు:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి, ఎంపిడిఒ రాధాకృష్ణ జాతీయ జెండాను ఎగరవేసి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి కె.భార్గవి, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ అమర్నాథ్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ నందు సర్పంచ్ జంబు సూర్యనారాయణ, నందలూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ మోడపోతుల సుభాషిని, ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. **గాలివీడు :** ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలోల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భాగ్యలత, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గ్రామ సచివాలయ వద్ద సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జాతీయజెండా ఆవిష్కరించి వందనంచేశారు. **తంబళ్లపల్లి:** మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు స్థానిక జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో న్యాయమూర్తి ఉమర్ ఫరూక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఉపేందర్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ, ఎంఆర్‌సిలో ఎంఇఒ త్యాగరాజు, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోనూ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించి సంబంధిత అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు జెండాను ఎగురవేశారు పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. **చిన్నమండెం :** గణతంత్ర దినోత్సవంలో పురస్కరించుకుని మండలపరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలు, పోలీస్ స్టేషన్‌లో, సచివాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేస ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సుధాకర్, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు నరసిం హులు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ శేఖర్ నాయక్, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఇఒ శివానాయక్ , ఆంజనేయులు, వెలుగు కార్యాలయం వద్ద ఎపిఎం రెడ్డమ్మ, ఉపాధి కార్యాలయం వద్ద ఎపిఒ మాధవి, ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద, త్రివర్ణ పతకాలను ఆవిష్కరించారు. మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల పాఠశాలలో ఉర్దూ పాఠశాల నందు, బాలికోన్నత పాఠశాలలో పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను ఔన్నత్యాన్నిగురించి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు పలు రకాలు పోటీలు నిర్వ హించి బహుమతులు ప్రదానం చేశారు.

కలికిరి: సిఐటి3 సిఆర్‌పిఎఫ్ కలికిరి ప్రాంగణంలో విశ్రాంత డిఐజి ప్రిన్సిపల్ బ్రిగేడియర్ అనుపవ శర్మ న జాతీయ జెండా ఎగురవేసి సైనిక వందన స్వీకరించారు. సైనిక్ స్కూల్, జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల, బి ఎస్ఎఫ్, ఐటిబిపి, పోలీసుస్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఒకార్యాలయం, అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలో, పాఠశాలలు, కృషి విజ్ఞాన కేంద్రంలో కెవికె సమన్వయకర్త డాక్టర్ కె. మంజుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పీలేరు కోర్టు ఆవరణంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జడ్జి

నందలూరు : జెండాను ఎగురవేస్తున్న ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టిడిపి నాయకులు

చిన్నమండెం : జెండా వందనం చేస్తున్న రెవెన్యూ అధికారులు

కలకడ : జెండా ఎగుర వేస్తున్న అధికారులు

బి.కొత్తకోట : పిల్లలకు భోజనం వడ్డిస్తున్న కమిషనర్ పల్లవి

నిమ్మనపల్లి: జాతీయ జెండా ఎగురవేస్తున్న తహశీల్దార్

పుల్లంపేట: ప్రశంసా పత్రాలు అందుకుంటున్న మండల అధికారులు

వీరబల్లి : జెండా వందనం చేస్తున్న ఎంపిపి, ఎంపిడిఒ

పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ అబ్దుల్ రహీం తెలిపారు. మండలంలోని కలకడ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు వారికి అవసరమయ్యే నిత్యవసర సరుకులను సర్పంచ్ ప్యారి జాన్ ఆధ్వర్యంలో సోపులు, మాస్కులు, బ్లౌజులు, శానిటైజర్లు, తదితర వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని వారి కష్టం వర్ణనాతీతం అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జాఫర్ హుస్సేన్, జిరాక్స్ అల్లి, ఇర్ఫాన్‌బాషా, కరిముల్లా, ఖాజా హుస్సేన్, టీఎస్ ఇనాయతుల్లా, జావిద్ బాషా, పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, సచివాలయం సిబ్బంది, పంచాయతీ పారిశుద్ధ కార్మికులు, పాల్గొన్నారు.

పశువులను పరీక్షిస్తున్న పశు వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రామాపురం

పశువులలో వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల పశుపద్యాధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలో చేపట్టిన పశువారోత్సవాల్లో భాగంగా ఆదివారం గువ్వల చెరువు పంచాయతీలో గువ్వల చెరువు, రెడ్డివారిపల్లెలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించగానే పశువైద్యాధికాలను కలిసి వారు ఇచ్చేసూచనలు, సలహాలు పాటించాలని చెప్పారు. అనంతరం పశువులకు కృత్రిమ గర్భధారణ టీకాలు వేశారు. గర్భకోశ వ్యాధు లకు చికిత్స అందించారు. 986 ఆవులు, గేదెలు, దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గాలివీడు విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొన్న గాలివీడు జెడ్పి హైస్కూల్ విద్యార్థులు

మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ షమీమ్

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-కలికిరి

శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహల్‌లో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఆదివారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మహల్‌లో సంజీవిని గ్రామీణ శ్రీ ఆరోగ్య పరి రక్షణ ఉచిత వైద్య శిబిరంలో భాగంగా సర్వైకల్ కేన్సర్‌పై అవగాహన కల్పిం చి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. తిరుపతిలోని మెడుగు ఆస్పత్రికి చెందిన గైనకాలజిస్ట్, వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. 99 మంది మహిళలందరికీ ఉచిత పాప్స్ స్మియర్ టెస్టులు నిర్వహించి గర్భాశయ కేన్సర్‌పై అవగాహన కల్పించారు. వైద్య శిబిరానికి వచ్చిన మహిళలందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో శ్రీనివాస చారిటబుల్ ట్రస్టీ డాక్టర్ పివి.బ్రహ్మారెడ్డి, కో-ఆర్డినేటర్ శశి కుమార్‌రెడ్డి, డాక్టర్ జిలానీ, డాక్టర్ షమీమ్ షబ్బీర్‌బాషా పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందిస్తున్న చేస్తున్న ఉపాధ్యాయులు

'పది' స్టడీ మెటీరియల్ వితరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని హెచ్.చెర్లోపల్లి జడ్‌పి హైస్కూల్‌లో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పని చేస్తున్న భద్రంపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ వారు తయారుచేసిన స్టడీ మెటీరియల్‌ను ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కొరకు పశువైద్య శాఖలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న టి.పాపయ్య, ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అద్దేపల్లి శంకరయ్య పాఠశాలకు నీళ్ల ట్యాంకును వితరణ చేశారు. ఈ సందర్భంగా పాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన సూర్యారావు, టి.పాపయ్య, శంకరరాజు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.చెంగల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పిటిఎం జడ్‌పిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు.10వ తరగతిలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్స హించేవిధంగా మొదటి బహుమతికి రూ.1000,రెండవ,మూడవ బహుమతులకు రూ.500లు అందిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ నరసింహులు, ఎం.లక్ష్మి ప్రధానోపాధ్యాయులు ఎ.అప ర్ణాదేవి ఉపాధ్యాయులు ఎం.విజయ్ కుమార్, పి.రాధ,వెంకటరమణ యంగ్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

నిమ్మనపల్లి : కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న తహశీల్దార్ కె.ధనుంజయులు

సుండుపల్లి : ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంఇఒ రవీంద్రనాయక్

గాలివీడు : ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపిడిఒ జవహర్‌బాబు

కలకడ : ప్రశంసాపత్రం అందుకుంటున్న కోన జెడ్పి హైస్కూల్ హెచ్‌ఎం మోదం చంగల్ రాయుడు

కలికిరి : ప్రశంసా పత్రం అందుకుంటున్న డాక్టర్ లోకవర్ధన్

క్రైం కార్నర్

ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన బొలెరో డ్రైవర్, క్లీనర్ దుర్మరణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

క్లీనర్ మహేంద్ర (ఫైల్ ఫొటో)

బి.కొత్తకోట మండలంలో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని బొలెరో ఢీకొనడంతో డ్రైవర్, క్లీనర్ దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన కు సంబంధించి బి.కొత్తకోట సీఐ జీవన్‌గంగానాథ్‌బాబు తెలిపిన వివరాల మేరకు..బి.కొత్తకోట మండలం, కనిగల తోపు వద్ద హైదరాబాద్ నుంచి చెన్నైకి వెళ్తున్న లారీ డ్రైవర్ టీ తాగేందుకు రోడ్డు పక్కనున్న హోటల్ వద్ద నిలిపాడు. అదే సమయంలో కోళ్ల లోడుతో కదిరి నుంచి రాయచోటికి వెళ్తున్న బొలెరో వాహనం ఆగి ఉన్న లారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో బొలెరోలో ఉన్న డ్రైవర్, క్లీనర్ అక్కడి కక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిఐ సిబ్బం దితో హుటాహుటిన ఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మృతులను రాయచోటికి చెందిన డ్రైవర్ ఫయాజ్(30), రాయచోటి మండలం, సిబ్యాలకు చెందిన క్లీనర్ మహేంద్ర(28)గా గుర్తించినట్లు తెలిపారు. మృతదేహాలకు పంచనామ నిర్వహించి పోస్టుమార్టం కోసం మదన పల్లి జిల్లా ప్రభుత్వాసు పత్రిలోని మార్చ్యురీకి తరలించారు. డ్రైవర్, క్లీనర్ల మృతితో రాయిచోటిలోని మృతుల స్వగృహాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

పసిపాపపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్

- కూతురి మృతితో తల్లడిల్లిన తల్లిదండ్రులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మృతి చెందిన గానవి

ముక్కుపచ్చలారని పసిపాప పైకి ట్రాక్టర్ మృత్యువు రూపంలో దూసుకొచ్చింది. అల్లా రు ముద్దుగా పెంచుకుంటున్న పసిపాప కళ్ళముందరే మృతి చెందడంతో కన్న పేగు తల్లడి ల్లిపోయింది. అభం శుభం తెలి యని పసిపాపకు నూరేళు నిండి పోవడంతో చూసిన ప్రజలు కన్నీ టి పర్యంతమయ్యారు. వివ రాల్లోకి వెళితే... కొండయ్యగారిపల్లెకు చెందిన ఉప్పుతోళ్ల పవిత్ర, సురేష్ దంప తులకు యు.యక్షిత(5), చిన్న కుమార్తె యు.గానవి(2) ఉన్నారు. ఆదివారం ఉదయం కొండయ్యగారిపల్లెకె చెందిన పి.రెడ్డిఖాన్ కుమారుడు పి.రెడ్డి బాషా తన ట్రాక్టర్‌తో గ్రామంలోని ఓ రైతుకు పొలం దున్ని తిరిగి ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి వస్తున్నారని అన్నారు. ట్రాక్టర్ పల్లెలోకి రాగ వీధిలో ఆడుకుంటున్న పసిపాప గానవిపై వేగంగా దూసుకుపోయిందని అన్నారు. దీనితో చిన్నారి గానవి కి తీవ్ర గాయాలన్నారు. హుటాహుటిన బాలికను చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిందన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ తిప్పేస్వామి తన పోలీసు బృందంతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిన్నారి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. నిర్లక్ష్యంగా, వేగంగా ట్రాక్టర్ నడుపుతూ చిన్నారి మృతికి కారకుడైన పి.రెడ్డి బాషాపై మృతురాలు తండ్రి ఉప్పుతోళ్ల సురేష్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనాలకు అపరాధ రుసుం

ప్రజాశక్తి-గాలివీడు

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలకు ఎస్ఐ శ్రీరాములు ఆదేశాల మేరకు అపరాధరుసుం విధించినట్లు ఎఎస్ఐ వెంకటరమణ తెలిపారు.బస్టాండ్ ఆవరణంలో వాహనాలు ఉంచితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.